బీఆర్ఎస్ కార్యకర్తకు కొప్పుల పరామర్శ

మాధవరావును పరామర్శిస్తున్న కొప్పుల

ధర్మారం,మార్చి 20: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ బీఆర్ ఎస్వీ కన్వీనర్ సల్వాజీ మాధవరావును పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించారు. మండలంలోని కాల్వలకు నీరు రాక పంటలు ఎండి పోతున్నాయని సోషల్ మీడియాలో మాధరావు పోస్టులు పెట్టాడని కొందరు కాంగ్రెస్ నాయకులు అతడిపై దాడి చేసిన విషయం తెలిసిందే. మాధవరావు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. దాడి వివరాలను తెలుసుకున్నారు. దాడిని ఖండించిన ఈశ్వర్ అన్ని విధాలుగా అండగా ఉంటానని మాధవరావుకు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

నర్సింహులపల్లిలో రేణుకా ఎల్లమ్మ పట్నాలు

ధర్మారం,మార్చి20: నర్సింహులపల్లిలో బుధవారం రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు పెద్ద సంఖ్య లో మహిళలు బోనాలతో ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పంబాల పూజారులు ఎల్లమ్మ కథ చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని రవి, సభ్యులు కలిసి ఈశ్వర్‌ను సన్మానించా రు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, దొంగతుర్తి ఎంపీటీసీ దాడి సదయ్య, మాజీ సర్పంచ్ అడువాల అరుణజ్యోతి, నాయకులు గాండ్ల నర్సయ్య, పాకాల రాజయ్య, దీటి శ్రీనివాస్,ఆవుల ఎల్లయ్య,లైశెట్టి సంతోష్,పంబాల స్వామి, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు,గుర్రం తిరుపతి, దేవి రమణ,ఐత వెంకట స్వామి,ముత్యాల చంద్ర శేఖర్, చెనెల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో పాల్గొన కొప్పుల

మంథని, మార్చి 20: మంథనిలో జరిగిన పలు శుభకార్యాల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ బుధవారం పాల్గొన్నారు. స్థానిక శివకిరణ్ గార్డెన్స్‌లో న్యాయవాది శశికాంత్ కాచే కుమారుడు చరణ్‌కృష్ణ ఉపనయన మహోత్సవ వేడుకల్లో పాల్గొని చరణ్‌కృష్ణను ఆశీర్వదించారు. అదే విధంగా లక్కేపూర్‌లో గుంజపడుగు లావణ్య-రవిల కూతురు అద్వైత కర్ణ వేదన మహోత్సవంలో పుట్ట మధూకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రఘువీర్‌సింగ్, పుట్ట శ్రీహర్ష, జక్కు రాకేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'నామినేషన్ల'కు ప్రణాళిక రూపొందించాలి

జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి20: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ నిర్వహణకు పకడ్బందీ ప్రణాళికలు రూపొం దించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదలవుతుందన్నారు. 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 లోగా ఉపసంహరణ గడువు ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నామినేషన్ల సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలపై ముందస్తుగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించాలని సూచించారు. నామినేషన్ ఫారాలు ఆన్‌లైన్‌లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. అభ్యర్థి నూతన ఫొటో, అఫిడవిట్‌తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్‌చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని అధికారులకు సూచించారు. నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరును బ్యాలెట్ పేపర్‌పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజేయాలని, అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉండాలని, ఆర్వో కార్యాలయంలో ముందస్తుగా డ్రైరన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు మ్యాన్యువల్స్ పూర్తిగా చదివి ఎన్నికల నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, కలెక్టరేట్ ఏవో డీ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంభందిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ముత్తారం, మార్చి20: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంథని సీఐ వెంకటేశ్వర్లు కోరారు. ముత్తారం పోలీస్ స్టేషన్‌తో పాటు పలు పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ మధుసూదన్ రావుతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా సోషల్ మీడియాలో ఒక వ్యక్తిగానీ, పార్టీలను గానీ విమర్శిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇక్కడ పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

ఓటరు నమోదుపై అదనపు కలెక్టర్ సమీక్ష

జ్యోతినగర్, మార్చి 20: ఓటరు నమోదుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ బుధవారం రామగుండం నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధు లతో సమావేశం నిర్వహించారు. కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, బిల్వోల ఇంటింటా సర్వే, ఓటరు కార్డులపై పంపిణీపై చర్చించారు. తహసీల్దార్లు కుమారస్వామి, రామ్మోహన్, జ్యోతి, డిప్యూటీ తహశీల్దార్లు ఎం తిరుపతి, ఎన్ విజయ్, తదితరులు ఉన్నారు.

లోక్ సభ ఎన్నికల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

మంథని, మార్చి 20: లోక్ సభ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంథని ఆర్‌వో, ఆర్డీవో హనుమానాయక్ వెల్లడించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రాజకీయ నాయకులతో బుధవారం ఆయన సమావేశమై మాట్లాడారు. ఎలక్షన్ కమిషన్ లోక్ సభ-2024ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఏప్రిల్ 18నుంచి 25 వరకు మంథని నియోజకవర్గ ఆర్వో(ఆర్డీవో) కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించను న్నట్లు తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 6న కౌంటింగ్ ఉంటుందని వెల్లడించారు. అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకు రాజకీయ పార్టీలు ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాని తహసీల్దార్లకు సూచించారు. తహసీల్దార్లు తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలను తనిఖీ చేయాలన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి, మంథని నియోజకవర్గంలో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, చెక్ పోస్టుల వద్ద 24గంటలు పర్యవేక్షించే విధంగా 3 స్టాటిస్టిక్ సర్వేలెన్స్‌ల టీంలు, వీడియో వీవింగ్ టీం, వీడియో సర్వేలెన్స్ టీం, ప్రతీ మండలానికికో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆఫీసర్, పోలింగ్ స్టేషన్‌ల యొక్క పర్యవేక్షణకు (37) సెక్టార్ ఆఫీసర్లను నియమించామని వెల్లడించారు.

దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ

గోదావరిఖని, మార్చి 20: ఆలయ కమిటీ సెక్టార్-2, న్యూ ఫిల్టర్ బెడ్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఆర్జీ-1 సింగరేణి ఉద్యోగుల ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మనాలి రాజ్ ఠాకూర్ దంపతులు హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, సింగరేణి ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జనక్ ప్రసాద్


సీఎం రేవంత్ రెడ్డిని సన్మానిస్తున్న జనక్ ప్రసాద్

గోదావరిఖని, మార్చి 20: హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఐన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ బుధవారం కలిశారు. తనను రాష్ట్ర మినిమం వేజేస్ అడ్వయిజరీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

చైర్మన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, మార్చి 20: జిల్లాలోని మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ రామ్మోహన్ బుధవారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడుగా కొలిపాక నర్సయ్య, ఉపాధ్యక్షడిగా బొజ్జం సారయ్య, డైరెక్టర్లుగా ఐలలవేన వీరస్వామి, కందుల శ్రీనివాస్, చిట్ల శ్రీనివాస్, తాళ్ల తిరుపతి, పెద్దపల్లి సుజాత, పోతబోయిన క్రాంతికుమార్, పోలవేన మొండయ్య, బోయిరి శ్రీకాంత్, రేండ్ల కోటయ్య ఎన్నికైనట్లు వెల్లడించారు. అనంతరం వారితో ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లాలోని 14 మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేయడం, కొత్త వారితో సభ్యత్వాలు చేయిస్తామని నర్సయ్య తెలిపారు. ఇక్కడ కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సంధ్య-చిరంజీవి, మాజీ సర్పంచ్‌లు పిడుగు సంపత్, చుంచు సదయ్య, నాయకులు కొలిపాక సంపత్, శ్రీనివాస్, నక్క రమేశ్, ఎండీ ఫహీం, వెంకటేశ్, కేస నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న బోనాలు

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ధర్మారం,మార్చి20: నందిమేడారంలోని మల్లన్న ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనం, ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శనల మధ్య మల్లన్న గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ కొమ్మరాజయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల రాజేశం, కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం

ఎల్లమ్మతల్లి నాగెల్లి పట్నం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

జూలపల్లి, మార్చి 20 :కుర్మపల్లెలో గుంటి వంశస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి కల్యాణోత్సవాల్లో భాగంగా నాగెల్లి పట్నం వేశారు. పుట్ట మట్టితో ఎల్లమ్మతల్లి, పరశురాముడి ప్రతిమలు తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు ఎల్లమ్మతల్లి కథలు వివరించారు. ఇక్కడ సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దారవేన నరసింహం, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుంటి ఐలయ్య, నాయకులు గుంటి శంకర్, గుంటి రాజమల్లు, గుంటి బీరయ్య, గుంటి అశోక్, గుంటి వీరేశం, గుంటి పోశాలు, గుంటి ఐలయ్య పాల్గొన్నారు.

ఆలయానికి ఫర్నీచర్ విరాళం

ధర్మారం,మార్చి20: దొంగతుర్తిలో శ్రీలక్ష్మీగోదాదేవి ఆలయానికి తమ్మడబోయిన లావణ్య-రవీందర్ యాదవ్ దంపతులు రూ. 38 వేల విలువైన ఫర్నీచర్‌ను బుధవారం విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

దరఖాస్తు గడువు పెంపు

గోదావరిఖని, మార్చి 20: నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువును ఈనెల 30వ వరకు పొడిగించినట్లు ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. ఉచిత శిక్షణకు గడువు ఈనెల 15తో ముగిసింది. సింగరేణి పరిసర ప్రాంత యువత విజ్ఞప్తి మేరకు ఈ నెలాఖరు వరకు పెంచినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 38 రకాల వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో కాస్మోటాలజీ, బ్యూటీషియన్, టైలరింగ్, డ్రోన్, సోలార్, సెల్, టూవీలర్, గ్యాస్ వెల్డింగ్, డీటీపీ, ఇంటర్నెట్ లాంటి కోర్సుల్లో శిక్షణనిస్తామని వివరిం చారు. 18-42 ఏళ్లలోపు నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు.

స్త్రీ నిధి ఏర్పాటు చేయాలి

కోల్‌సిటీ, మార్చి 20: రామగుండం నగర పాలక సంస్థలో స్త్రీ నిధి ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 14న విడుదల చేసిన జీవో 217, 218 ద్వారా మహిళా సంఘాల్లో ఉన్నవారికి ఉచితంగా ప్రమాద బీమా రూ 10 లక్షల వరకు కల్పించినట్లు తెలిపారు. స్త్రీనిధి ద్వారా రుణం తీసుకున్న సభ్యురాలికి తీసుకున్న రుణం మొత్తానికి సురక్ష బీమా ఉంటుందన్నారు. ఇప్పటికైనా రామగుండం నగర పాలక సంస్థలో మహిళల అభ్యున్నతికి స్త్రీ నిధిని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, ముత్యాల వెంకటేష్, S/o రాజయ్య, Age 33, Occ: Business, H.No. 1-68, గ్రా॥ గుడిపల్లి, మండలము: పాలకుర్తి, జిల్లా: పెద్దపల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పెద్దపల్లి పరిధిలోని పెద్దపల్లి జిల్లా, పాలకుర్తిలో గుడిపల్లి రెవెన్యూ శివారు గ్రామము కోడ్ నెం. 2007027 యందలి గుడిపల్లి గ్రామపంచాయితి పరిధిలోని సర్వే నెంబరు 13B/3 విస్తీర్ణము ఎ. 0-06 గుంటలు (ఆరు గుంటలు) సరియగు 0.06 హెక్టార్లు గల ఖుష్కి వ్యవసాయ భూమికి హద్దులు, లో కల ఈ హద్దులు.
తూర్పు : ప్రభుత్వ భూమి
పడమర : దారి
ఉత్తరం : ఇతరుల వ్యవసాయ భూమి
దక్షిణం : ముత్యాల గోపయ్య గారి వ్యవసాయ భూమి
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (4) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, POLASA MOUNIKA, D/o. Polasa Suresh, R/o. H.No. 6-32, Allipur, Raikal, Jagityal, TS. Changed after Marriage My Name as MYALAPU SANJANA, W/o. Myalapu Murali.
NT-328431

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విస్తృత పర్యటన

ధర్మారం,మార్చి20: ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. నంది మేడారంలో గ్రామ యువకులు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ట్రోఫీ క్రికెట్ పోటీలను లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మల్లన్న ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అనంతరం నర్సింహుల పల్లిలో ఎల్లమ్మ పట్నాలకు హాజరయ్యారు. ఉత్సవ కమిట సభ్యులు ఆయనను సన్మానించారు. దొంగతుర్తిలో శ్రీలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ సముద్రాల అశోక్‌రావు ఆయనను సన్మానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు కొడారి హన్మయ్య, చింతల జగన్మోహన్ రెడ్డి, చిప్ప మణిశర్మ తదితరులు పాల్గొన్నారు,

రంగంపల్లిలో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

ఉపేందర్(ఫైల్)

పెద్దపల్లిటౌన్, మార్చి 20: పెద్దపల్లి శాంతినగర్‌కు చెందిన ఒళ్లపు ఉపేందర్(23) ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. పెద్దపల్లి ఎస్ఐ -2 మల్లేశ్, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని రంగంపల్లిలో ఓ పాత ఇంటిని తొలగించేందుకు కూలి పనికి వెళ్లిన ఉపేందర్ ఇంటి స్లాబ్‌ను డ్రిల్లింగ్ మిషన్‌తో తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు దానికున్న ఉన్న విద్యుత్ వైరు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య స్రవంతి, కూతురు రాధిక(3) ఉన్నారు. అతడి తండ్రి ఏడాది క్రితం చనిపోయాడు. కుటుంబ భారం మీదపడటంతో దినసరి కూలిగా పనులు చేస్తున్నాడు. అతను మృత్యువాద పడటంతో ఆకుటుంబంలో విషాదం అలుముకుంది.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

అనిష్క(ఫైల్)

సుల్తానాబాద్‌రూరల్,మార్చి20: మండలంలోని దుబ్బపల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థిని మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాట్నపల్లికి చెందిన ఇంటర్ విద్యార్థిని తెలుకుంట్ల అనిష్క (16) బుధవారం కరీంనగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లింది. తిరిగి కాట్నపల్లికి బంధువుల అబ్బాయి (సోదరు డు)తో స్కూటీపై వస్తున్న క్రమంలో దుబ్బపల్లి శివారులోని రహదారిపై వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొన్న సంఘటనలో అనిష్క అక్కడికిక్కడే మృతి చెందింది. మరో అబ్బాయికి గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే అతడిని దవఖానకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సుల్తానాబాద్ ప్రభుత్వ దవఖానకు తరలించారు. విద్యార్థిని తల్లి లక్ష్మి, అన్న య్య ఆదిత్య ఉన్నారు. కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్,మార్చి20:పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. గర్రెపల్లి గ్రామపంచాయతీని బుధవారం డీపీవో బుధవారం సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, పలు వివరాలను అడిగితెలుసుకున్నారు. వైకుంఠదామం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, జీపీ అవరణలో ఉన్న నర్సరీని కలియ తిరిగి పరిశీలించి, మొక్కల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో ఫయాజ్‌అల్లీ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ వెంకన్న, తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

మంథని రూరల్, మార్చి 20: లక్కేపూర్, కాకర్లపల్లి, సూరయ్యపల్లిలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ పనులను డీఎల్‌పీవో శంకర్, ఎంపీవో ఆరిఫ్ హుస్సేన్ వేర్వేరుగా పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మృతి

రామగిరి, మార్చి 20: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రేండ్ల స్వరూప అనే అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం గుండెనొప్పితో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు గంట వెంకటరమణా రెడ్డి, కల్వచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ వార్డు సభ్యులు బాపన్న, మాజీ ఉపసర్పంచ కనకయ్యలు ఆమె ఇంటి వద్ద మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బేకరీ ప్రారంభం

ఓదెల, మార్చి 20: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమేష్ బేకరీ షాపును మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వైస్ఎంపీపీ జీల తిరుపతి, విండో మాజీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కనికిరెడ్డి సతీష్, మ్యాడగోని శ్రీకాంత్, తీర్తాల కుమార్, బోడకుంట నరేష్, చింతం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

కమాన్‌పూర్, మార్చి 20: మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి దేవస్థానం హుండీని జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుజాత, ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ఆదాయం రూ.5,06,601లు వచ్చినట్లు తెలిపారు. అలాగే కిలో 20 గ్రాముల వెండితోపాటు మిశ్రమ బంగారం 4 గ్రాముల 700 మిల్లీ గ్రాములు వచ్చినట్లు తెలిపారు.

ఎన్టీపీసీలో చిరువ్యాపారుల దుకాణాలు కూల్చివేత

షెడ్లు కూల్చి వేస్తున్న జేసీబీ

జ్యోతినగర్, మార్చి 20: ఎన్టీపీసీ రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్‌లోని మేడిపల్లి సెంటర్ నుంచి ముబారక్ నగర్ వరకు గ్రీన్ బెల్ట్‌గా గుర్తించిన స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రామగుండం నగర పాలక సంస్థ అధికారులు బుధవారం కూల్చి వేయించారు. దుకాణాలు ఖాళీ చేయాలని ఇది వరకే నోటీసులు జారీ చేసినా షెడ్లను తొలగించలేదు. దీంతో మున్సిపల్ సిబ్బంది కూల్చివేయించారు. ఈ పనులను మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ పర్యవేక్షించారు. ఈ మార్గంలో దాదాపు 60 దుకాణాల్లో కూరగాయలు, పాన్‌షాప్‌లు, హోటళ్లు, ఇతర చిరు వ్యాపారాలు కొనసాగుత